بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 10.03.2023 (Telugu)**

## హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం విజ్ఞానవంతమైన ఉపదేశముల ఆధారంగా పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, స్థాయి అంతస్తు, గొప్పతన వివరణ

## బంగ్లాదేశ్, పాకిస్తాన్, బుర్కినాఫాసూ, అల్‌జజాయిర్ అహ్మదీయులకై దుఆ పిలుపు

హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 10.03. 2023 తేదీన - మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్, టిల్‌ఫోర్డ్, లండన్, ఇంగ్లాండ్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము

أَشۡهَدُ أَنۡ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحۡدَهٗ لَا شَرِيۡكَ لَهٗ وَأَشۡهَدُ أَنَّ مُحَمَّدًا عَبۡدُهٗ وَرَسُوۡلُهٗ أَمَّا بَعۡدُ فَأَعُوۡذُ بِاللّٰهِ مِنَ الشَّيۡطٰنِ الرَّجِيۡمِ۔
بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ اَلۡحَمۡدُ لِلّٰهِ رَبِّ الۡعٰلَمِيۡنَ۔ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ۔ مٰلِكِ يَوۡمِ الدِّيۡنِ۔ إِيَّاكَ نَعۡبُدُ وَإِيَّاكَ
نَسۡتَعِيۡنُ۔ اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِيۡمَ۔ صِرَاطَ الَّذِيۡنَ أَنۡعَمۡتَ عَلَيۡهِمۡ غَيۡرِ الۡمَغۡضُوۡبِ عَلَيۡهِمۡ وَلَا الضَّآلِّيۡنَ۔

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి.

ప్రస్తుతం ఖుత్బాలలో పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, ప్రత్యేకతలను ప్రస్తావిస్తున్నాను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్ విశిష్టతలు, ప్రత్యేకతలను వివరిస్తు ఇట్లనిరి. నేను నిజంగా చెప్తున్నదేమనగా పవిత్ర ఖుర్ఆన్ ఎంతటి సంపూర్ణ, పరిపూర్ణ గ్రంథమనగా మరే గ్రంథము దీనితో పోటీ పడలేదు. ఉదాహరణ ఇస్తు వారు (అ) ఇట్లనిరి. هُدًی لِّلۡمُتَّقِیۡنَకు పోటీ పడే ఏదేని శృతి వేదాలలో ఉన్నదా! కేవలం నోటితో అంగీకరించడంతోనే సరిపోవును, దాని ఫలములు, ఫలితములు అవసరం లేదన్నచో ప్రపంచం మొత్తం ఏదో ఒక రూపములో అల్లాహ్‌ను ఒప్పుకొంటుంది. భక్తి, ప్రార్థన, దానధర్మములను మంచిదని భావిస్తుంది. ఏదో ఒక రకంగా ఈ విషయములను పాటిస్తుంది. హిందువులకు సమాధానమిస్తు ఇట్లనిరి. అలాంటప్పుడు వేదాలు వచ్చి ప్రపంచమునకు ఏమి ఇచ్చినట్లు. వేదాలను విశ్వసించని జాతులలో పుణ్యములు లేవని నిరూపించండి.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ఆత్మలు సహజంగా ఆశించే అభివృద్ధిని పవిత్ర ఖుర్ఆన్ ఆరంభములోనే ప్రస్తావించెను. కావున ఫాతిహా అధ్యాయములో اِهۡدِنَا الصِّرَاطَ الۡمُسۡتَقِیۡمَ ను బోధించెను. ఓ అల్లాహ్! మాకు సత్పథమును ప్రసాదించుమని మీరు దుఆ చేయండి. మార్గదర్శనము కొరకు దుఆ చేయగా నేను మిమ్ములను సత్పథమున నడిపిస్తానని వాగ్దానము కూడ చేసెను. అది అల్లాహ్ బహుకరించిన, సత్కరించిన వారి మార్గము. ఈ దుఆ తర్వాత వెంటనే అల్‌బఖరహ్ అధ్యాయపు మొదటి సూక్తిలోనే ఇట్లు శుభవార్త అందించెను. ذٰلِكَ الۡكِتٰبُ لَا رَيۡبَ فِيۡهِ هُدًی لِّلۡمُتَّقِيۡنَ అనగా సన్మార్గము కొరకు దుఆ నేర్పించిన తర్వాత అందుకు ఒక ప్రణాళిక సైతం చూపించెను. దానిని ఆచరించినచో నిష్టాపరులకు సన్మార్గము లభించును. ఇలా ఆత్మలు ప్రార్థన చేయగానే వెంటనే ఆమోదము తన ప్రభావము చూపును. ఆ వాగ్దానము పవిత్ర ఖుర్ఆన్ అవతరణతో పూర్తి అవుతుంది. ఇది అల్లాహ్ తఆలా చేసిన కరుణ, అనుగ్రహము. కాని విచారము! ప్రపంచము దీనిని తెలుసుకోక నిర్లక్ష్యములో

వుంటూ దీని నుండి దూరమై నాశనమగుతుంది.

హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో నిష్టాపరుల సద్గుణములను ప్రస్తావించి, వాటిని సాధారణ లక్షణములలో చేర్చెను. కాని మానవుడు వాటిని విశ్వసించి, వాటిని తమ రోజువారీ ప్రణాళికగా రూపొందించుకున్నప్పుడు هُدًى لِّلۡمُتَّقِيۡنَ లో ఆశించబడిన సన్మార్గపు ఉన్నత, ఉత్తమ స్థాయి, అంతస్తును పొందుతాడు. ఇంకా ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ బోధన ఒక సంపూర్ణ బోధన. అవసరమని చెబుతున్న కాలము మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు ఒక నిదర్శనము. اَلۡيَوۡمَ اَكۡمَلۡتُ لَكُمۡ లో శుభాంతము ప్రస్తావించబడెను. అనగా ఆ కాలపు పరిస్థితులు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అవతరణకు నిదర్శనముగా ఉండెను. ఇట్లనిరి. ఇది ప్రవక్తుత్వ ద్వితీయ అధ్యాయము. అధ్యాయములను అవతరింపజేయుట గొప్పతనము కాదు. ఆత్మను పరిపూర్ణము చేసి, హృదయ పవిత్రత స్థితిని సంపూర్ణము కూడ చేసెను. మృగాలను మానవులుగా, బుద్ధిమంతులుగా, మర్యాదస్తులుగా, దైవ స్వరూప మానవులుగా మార్చెను. మానవునికి నాగరికత, ఆత్మను పవిత్రము చేయుటకు ఉన్నత ప్రమాణములను పుష్కలంగా నేర్పించెను. ఇలాగే దైవ గ్రంథమును కూడ సంపూర్ణము చేసెను. పవిత్ర ఖుర్ఆన్‌లో లేని మరొక సత్యము, నిజము లేదు.

హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. ముస్లిములలో ఉన్న మరొక తప్పిదమేమనగా అధిక ముస్లిములు హదీస్‌కు పవిత్ర ఖుర్ఆన్ కంటే అధిక ప్రాధాన్యతనిస్తారు. కాని ఇది పొరపాటు. పవిత్ర ఖుర్ఆన్ ఒక నమ్మకమైన స్థాయి కలిగి వుండగా హదీస్‌కు ఊహాజనిత స్థాయి గలదు. హదీస్ తీర్పు వెల్లడించే స్థాయిలో లేదు, పవిత్ర ఖుర్ఆన్‌కు తీర్పు చెప్పే అర్హత గలదు. కావున తీర్పు వెల్లడించుట పవిత్ర ఖుర్ఆన్ పని. పవిత్ర ఖుర్ఆన్‌ను విశ్లేషించుట హదీస్ పని. పవిత్ర ఖుర్ఆన్‌కు విరుద్ధము కాకుండా, దానికి అనుగుణంగా ఉన్నచో హదీస్‌ను నమ్మవచ్చును. దానికి విరుద్ధమైనచో అది హదీస్ కాదు, నిర్జీవ వాక్యము. పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థము చేసుకొనుటకు హదీస్ అనివార్యమని గుర్తుంచుకోవలెను. పవిత్ర ఖుర్ఆన్‌లో అవతరించిన ఆదేశములను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపించారు. ఒక ఉదాహరణ నెలకొల్పారు. ఉదాహరణ లేనిచో ఇస్లాం అర్థమయ్యేది కాదు, పవిత్ర ఖుర్ఆన్ మాత్రమే అసలైనది. కొందరు దివ్యస్వప్నములు పొందిన వ్యక్తులు ఇతరులకు తెలియని కొన్ని హదీసులను నేరుగా మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో వింటారు లేదా ప్రస్తుత హదీసులను ధృవీకరించు కుంటారు. నేను కొన్ని హదీసులను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో నేరుగా విన్నానని హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తమ గురించి కూడ వ్రాశారు.

హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం పవిత్ర ఖుర్ఆన్ సాహిత్యము గురించి ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ తన పంక్తులలో చాలా గొప్ప వాక్చాతుర్యం, సున్నితత్వం, సముతుల్యత కలిగి వున్నది. సర్వాధికారము గల పాలకునిచే ఒక క్రియాశీల విమర్శకుడు, ఇస్లాం బద్ధ వ్యతిరేకి, అరబి భాషను వ్రాయు, పలుకుటలో అద్భుత నిపుణుడు నువ్వు 20 సంవత్సరములలో పవిత్ర ఖుర్ఆన్ వంటి రెండు, మూడు వరుసల వ్యాసము రాయనిచో నీకు మరణ శిక్ష విధించబడుననే ఆదేశము పొందినను ప్రపంచములోని వందలాది సహాయకులను తనకు మద్ధతుగా తీసుకున్నను అతడు వ్రాయలేడు. ఇది

పవిత్ర ఖుర్ఆన్ విశిష్టత, దాని సాహిత్యము. వారిట్లనిరి. ఇదేదో ఊహాజనిత లేదా కల్పిత విషయము కాదు. పవిత్ర ఖుర్ఆన్ అవతరించినప్పటి నుండి ఈ సవాలు ప్రపంచానికి ఇవ్వబడెను. సాహిత్యము, వాక్చాతర్యములో పవిత్ర ఖుర్ఆన్‌ను ఎదురించుట అసాధ్యము.

ఇంకా పవిత్ర ఖుర్ఆన్ సాహిత్యము, వాక్చాతుర్యపు సౌందర్యమును వివరిస్తు ఒక సమావేశములో వారు (అ) ఇట్లనిరి. ఇక్కడ బహిర్గతమవుతున్న మహిమలు, అద్భుతములు, సంకేతములు వాస్తవానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మహిమలు, అద్భుతములే. భవిష్యవాణీలన్ని పవిత్ర ఖుర్ఆన్ భవిష్యవాణీలే. ఎందుకనగా ఇవి వారి సల్లం అనుసరణ, పవిత్ర ఖుర్ఆన్ బోధన ఫలితములే. ఇప్పుడు ఏ మత అనుయాయుడు తాను భవిష్యవాణీలు చేయగలడని లేదా మహిమలను ప్రదర్శించగలడని ప్రకటించ లేదు. కావున ఈ కోణములో పవిత్ర ఖుర్ఆన్ మహిమ ఇతర గ్రంథముల మహిమ కంటే గొప్పది.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్‌లోని చిన్న చిన్న అధ్యాయమును తీసుకున్నను అందులో సాహిత్యము, వాక్చాతర్యమును ఉన్నత ప్రమాణముతో పాటు స్వంత విశిష్టతలు, అద్భుతములతో దానిని అల్లాహ్ తఆలా పూరించెను. ఇఖ్లాస్ అధ్యాయమునే చూడండి! దైవ ఏకత్వ మొత్తం ప్రమాణములను ప్రస్తావించెను. అన్ని రకాల అన్యారాధనను రద్దు చేసెను. ఇదే విధంగా ఫాతిహా అధ్యాయమును చూడండి! ఎంత అద్భుతంగా ఉన్నదో. ఏడు సూక్తులతో ఉన్న చిన్న అధ్యాయము. కాని మొత్తం పవిత్ర ఖుర్ఆన్ బోధన, సారాంశము, సూచికలు కలిగి ఉన్నది. ఇంకా ఇందులో అల్లాహ్ తఆలా ఉనికి, అతని సద్గుణములు, దుఆ అవసరము, దాని ఆమోద కారణములు, మార్గములు, లాభసాటి, ఉపయోగపడు దుఆల పద్ధతి, నష్టము కలిగించే మార్గముల నుండి దూరముండు మార్గదర్శనము నేర్పించబడెను. అధిక గ్రంథములు, మతస్తులను చూచినచో వారు ఇతర మతాల దుష్టత్వములను, లోపములను ప్రస్తావిస్తారు. ఇతరుల బోధనలను విమర్శిస్తారు. ఈ విమర్శలను ప్రవేశపెట్టుతూ వాటికి పోటీగా ఉత్తమ బోధనను ఏ మతస్తులు ప్రవేశ పెట్టరు. నేను ఫలానా దుష్టత్వము నుండి రక్షించదలచినచో దానికి బదులుగా ఈ మంచి బోధన ఇస్తున్నానని, ఇది మరే గ్రంథములో లేదని ఎవరు చూపించరు. ఇతర బూటకపు మతాలను ఖండిస్తు, వాటి తప్పుడు బోధనలను వివరించి నిజమైన, స్వచ్ఛమైన బోధనను ప్రకటించే గర్వము పవిత్ర ఖుర్ఆన్‌కు మాత్రమే గలదు.

హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మేము పవిత్ర ఖుర్ఆన్‌ను అర్థము చేసుకోలేము, అందుకే అటు వైపు దృష్టి సారించకూడదు, ఇది చాలా కష్టమైనదని కొందరు అవివేకులు అంటారు. ఇది వారి తప్పిదము. ఇట్లనిరి. పవిత్ర ఖుర్ఆన్ నిరుపమాణ రీతిలో, సాటిలేని విధంగా ఎంతో సాహిత్యముగా విశ్వాస సమస్యలను బోధించెను. దాని నిదర్శనములు హృదయములను ప్రభావితం చేస్తాయి. పవిత్ర ఖుర్ఆన్ ఎంతటి సాహిత్యము కలిగి ఉన్నదనగా గ్రామీణ అనాగరికులైన అరబ్బులకు అర్థము చేయించెను. అలాంటప్పుడు ఇప్పుడెందుకు అర్థము చేసుకోలేరు. చక్కటి, నిజమైన, సాదా భావము కలిగిన తత్వము పవిత్ర ఖుర్ఆన్‌లో గలదు. అల్లాహ్ తఆలా మనకు సత్పథమును బోధించెను. మానవులు పవిత్ర ఖుర్ఆన్‌ను ఎంతో శ్రద్ధతో పఠించవలెను. దాని ఆదేశములు, హెచ్చరికలను విడి

విడిగా చూడవలెను, వాటిని ఆచరించవలెను. తద్వారా తమ దేవుణ్ణి సంతోషపెట్టగలడు.

హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఇట్లనిరి. నిజమైన దేవుణ్ణి పవిత్ర ఖుర్‌ఆన్ ప్రవేశ పెట్టుతుంది. ఆత్మలకు యజమాని కాని, ఎవరికి మోక్షము ప్రసాదించలేని, ఎవరి పశ్చత్తాపమును ఆమోదించలేని దేవుణ్ణి పవిత్ర ఖుర్‌ఆన్ ప్రవేశపెట్టనందుకు కృతజ్ఞతులు. పవిత్ర ఖుర్‌ఆన్ ఆధారంగా మనము మన సృష్టికర్త, యజమాని, అన్నదాత, దయామయుడు, కరుణామయుడు, అంతిమ దిన నిర్ణాయాధికారి అయిన దేవుని దాసులము. తన సరియైన లక్షణములను బోధించు గ్రంథము మనకు అల్లాహ్ తఆలా ప్రసాదించినందుకు విశ్వాసులు కృతజ్ఞతలు తెలుపుకోవలెను.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. హ॥జ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం తెలిపిన పవిత్ర ఖుర్‌ఆన్ విద్య, విజ్ఞానము, ప్రత్యేకతలు, స్థాయి, అంతస్తును సూచించు విషయములు తర్వాత ప్రస్తావించబడును ఇన్‌షాఅల్లాహ్. ఈ విషయములను అర్థము చేసుకొనుటకు, ఆచరించుటకు, పవిత్ర ఖుర్‌ఆన్‌ను చదువుటకు, అర్థము చేసుకొనుటకు అల్లాహ్ తఆలా మనందరిని అనుగ్రహించుగాక!

కొద్ది రోజుల క్రితం బంగ్లా దేశ్ జల్సా సాలానాపై అల్లరిమూకలు, ఉగ్రవాదులు చేసిన దాడిని ప్రస్తావిస్తు హుజూరె అన్వర్ ఇట్లనిరి. పోలీసులు, అధికారులు నమ్మకము కలిగించిన తర్వాత ఈ సభ నిర్వహించబడెను. కాని అల్లరిమూకలు దాడి చేసినప్పుడు పోలీసులు ప్రేక్షకపాత్ర వహించిరి. పై నుండి ఆదేశము వచ్చిన తర్వాత చర్యలు (Action) చేపట్టిరి. కాని అప్పటికే హింస, క్రూరము తీవ్ర స్థాయికి చేరెను. అనంతరం హుజూరె అన్వర్ ఈ దాడిలో అమరులైన గౌ॥ జాహిద్ హుసేన్ అమరత్వమును ప్రస్తావించి, ఇట్లనిరి. అల్లాహ్ తఆలా క్రూరులను శిక్షించుగాక! మనలను కరుణిస్తు అనుగ్రహించుగాక!

దుఆల వైపు దృష్టి సారించాలని సూచిస్తు జమాఅత్ సభ్యులతో హుజూరె అన్వర్ ఇట్లనిరి. ఈ రోజులలో దుఆల వైపు అధిక శ్రద్ధ చూపండి.

అనంతరం హుజూరె అన్వర్ గౌ॥ కమాల్ బదాహ్ అల్‌జజాయిర్ గారు, డాక్టర్ షమీమ్ అహ్మద్ మలిక్ గారు ఆఫ్ కెనడా, గౌ॥ ఫర్హాద్ అహ్మద్ అమీనీ గారు ఆఫ్ జర్మనీ, గౌ॥ చౌధ్రీ జావేద్ అహ్మద్ బిస్మిల్ గారు ఆఫ్ కెనడా మృతి చెందారని తెలుపుతు వారి సద్గుణములను ప్రస్తావిస్తు ఈ మృతుల పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివిస్తానని ప్రకటించిరి.

اَلْحَمْدُ لِلّٰہِ نَحْمَدُہٗ وَنَسْتَعِیْنُہٗ وَنَسْتَغْفِرُہٗ وَنُؤْمِنُ بِہٖ وَنَتَوَکَّلُ عَلَیْہِ وَنَعُوْذُ بِاللّٰہِ مِنْ شُرُوْرِ اَنْفُسِنَا وَمِنْ سَیِّئَاتِ

اَعْمَالِنَا مَنْ یَّھْدِہِ اللّٰہُ فَلَا مُضِلَّ لَہٗ وَمَنْ یُّضْلِلْہُ فَلَا ھَادِیَ لَہٗ وَنَشْھَدُ اَنْ لَّآ اِلٰہَ اِلَّا اللّٰہُ وَنَشْھَدُ اَنَّ مُحَمَّدًا عَبْدُہٗ وَرَسُوْلُہٗ

عِبَادَ اللّٰہِ رَحِمَکُمُ اللّٰہُ اِنَّ اللّٰہَ یَاْمُرُ بِالْعَدْلِ وَالْاِحْسَانِ وَاِیْتَآءِ ذِی الْقُرْبٰی وَیَنْھٰی عَنِ الْفَحْشَآءِ وَالْمُنْکَرِ وَالْبَغْیِ یَعِظُکُمْ

لَعَلَّکُمْ تَذَکَّرُوْنَ اُذْکُرُوا اللّٰہَ یَذْکُرْکُمْ وَادْعُوْہُ یَسْتَجِبْ لَکُمْ وَلَذِکْرُ اللّٰہِ اَکْبَرُ۔

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*